# నవంబర్, 2017- ఆయిల్ పామ్ సాగుపై సూచనలు

- ❖ మూడు సంవత్సరాలు ఆ పై వయసున్న ఆయిల్ పాం మొక్కలకు సంవత్సరానికి ఎకరాకు 148 కేజీల యూరియా, 213 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 114 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 దఫాలుగా మరియు 28 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను 2 దఫాలుగా అందించాలి.

- ❖ ఆయిల్ పాంలో అంతర పంటగా పండించే పంట ఆయిల్ పాంకు అనుకూలంగా ఉండాలి . సూర్యరశ్మి,నీరు మరియు పోషక పదార్థాల కొరకు ఆయిల్ పాంతో పోటీ పడకూడదు.

- ❖ ఆయిల్ పాంలో అంతర పంటలు పండించేటపుడు చెట్టు చుట్టూ మొదలు దగ్గర దున్నరాదు . చెట్టు మొదలు నుండి 2 లేదా 3 మీటర్ల స్థలాన్ని వదిలి మిగతా భూమిలో అంతర పంటలు వేసుకోవాలి.

- ❖ ఆయిల్ పాంలో అంతర పంటలు వేసినపుడు మొక్క దగ్గరగా దున్నరాదు, ఆకులను కోయరాదు, దగ్గరచేర్చి కట్టరాదుఇవి పాటించనిచో రాబోయే పంట దిగుబడులు తగ్గుతాయి ..

- ❖ ఆయిల్ పాంలో అంతర పంటలు పండించేటపుడు నీరు, ఎరువులు సిఫారసు మేరకు ఆయిల్ పాంకు మరియు అంతర పంటలకు తప్పనిసరిగా వేరువేరుగా అందించాలి.

- ❖ ఆయిల్ పాంలో బోరాన్ లోపం ఉన్నట్లయితే లేత ఆయిల్ పాం ఆకులు కొక్కేలుగా మరియు చేప ముల్లులా ఏర్పడతాయిదీని నివారణకు నేల . మరియు పత్ర విశ్లేషణను అనుసరించి సిఫారసు మేరకు 100 గ్రాముల బోరాక్స్ ను లోపం ఉన్న ప్రతి చెట్టుకు ప్రతి సంవత్సరం వేయాలి.

- ❖ ఆయిల్ పాం లో 2,4-డి, 2,4,5-టి వంటి కలుపు మందులను వాడరాదు. ఇవి పామాయిల్ పై దుష్ప్రభావం చూపుతాయి. ఆయిల్ పాం లో కాపర్ ధాతువు , మైల తుత్తముతో తయారు చేసిన మందులను వాడకూడదుఇవి . పామాయిల్ పై దుష్ప్రభావం చూపుతాయి.